# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 300 | వరంగల్ | శనివారం, 05 సెప్టెంబర్ 2026 | పేజీలు : 02


## నూతన వధూవరులనకు ఆశీర్వదం



**పాలకుర్తి వాణి, యాదాద్రి భువనగిరి** : జనగామ జిల్లా,పాలకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు పసునూరి నవీన్ సోదరి వివాహ వేడుక యాదగిరిగుట్టలోని సాహితీ కన్వెన్షన్‌లో ఘనంగా జరిగింది.ఈ వివాహ వేడుకకు జర్నలిస్టు కమ్మగాని రమేష్ గౌడ్ తొ పాటు మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి. నజీర్, సలేంద్ర వెంకన్న హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ నిరసన ప్రదర్శన

**మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**





పాలకుర్తి వాణి, తొర్రూరు : వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన పై దేవరుప్పుల, రాయపర్తి, తొర్రురు మండల కేంద్రంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషాదయాకర్ రావు ,బీఆర్ఎస్ పార్టీ మహిళలు కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై తీవ్ర నిరసనగా వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ అధిష్ఠానం పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 1000 రోజులు అయినా కూడా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదనే ఉద్దేశంతో నిరసనలలో భాగంగా మూడవ రోజు జనగామ జిల్లా దేవరుప్పుల మండల కేంద్రంలో, వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో, మహబూబాబాద్ జిల్లా తొర్రురు మండల కేంద్రంలో మహిళలతో వంట వార్పు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఉషా దయాకర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు నడుస్తున్న కూడా రాష్ట్ర ప్రజానీకానికి చేసింది ఏమి లేదని ఎద్దేవ చేశారు. కార్యక్రమంలో జిల్లా,మండల బిఆర్ఎస్ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# 6 న కేసిఆర్ సమావేశం

**పాలకుర్తి వాణి, హైదరాబాద్** : ఈనెల సెప్టెంబర్ 7వ తేదీ నుండి శాసన సభా సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ శాసన సభా పక్ష సమావేశం నిర్వహించాలని మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ నిర్వహించారు. సెప్టెంబర్ 6న ఎర్రవెల్లిలోని కేసీర్ నివాసంలో మధ్యాహ్నం 2 గంటలకు పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులతో సంయుక్త సమావేశం ఉంటుంది. ఈ సమావేశానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరుకావాలని కెసిఆర్ ఆదేశించారు.


WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



# సెన్సెస్ 2027 శాస్త్రీయంగా జరగాలి

**బీసీ దళపతి డాక్టర్ పరికిపండ్ల అశోక్**



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** కుల గణనలో జరగబోయే పరిణామ కులానికి ఒక యూనిక్ కోడ్ ఇవ్వాలని, అప్పటిదాకా కులగలను వాయిదా వేయాలని, కాదని నిర్వహిస్తే 12800 కోట్ల ప్రజాధనం వృధా అవుతుందని,లేనిచో దేశవ్యాప్త ప్రజా ఉద్యమాన్ని నిర్వహించడానికి ప్రణాళిక రచిస్తామని బీసీ దలపతి డాక్టర్ పరికిపండ్ల అశోక్ హెచ్చరించారు. శుక్రవారం పాలకుర్తి మండల కేంద్రంలో సీనియర్ బీసీ ఉద్యమకారుడు గుమ్మడి రాజు సాంబన్న అధ్యక్షతన జరిగిన బీసీ చైతన్య కార్యక్రమంలో బీసీ దళపతి డాక్టర్ అశోక్ పరికిపండ్ల, ప్రముఖ ల్యాప్రోస్కోపిక్ సర్జన్ కూరపాటి రమేష్ తో కలిసి బీసీ మ్యానిఫెస్టో పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ కులగనన2027 శాస్త్రీయంగా నిబద్ధతతో జరగనిచో బీసీలకు మరో దశాబ్ద కాలం తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందని, ప్రపంచంలో ఏ గ్రూపుకు జరగని అన్యాయం 80 సంవత్సరాల స్వాతంత్ర భారతదేశంలో జరుగుతుందని బీసీ ఉద్యమ నాయకుడు అశోక్ పేర్కొన్నారు. సెన్సెస్ 2027 లో బీసీలకు జరగబోయే అన్యాయం గురించి శాస్త్రీయంగా విశ్లేష న వివరిస్తూ కుల గణనలో ఓబీసీకి ప్రత్యేక స్థానం ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బహుముఖ ప్రజ్ఞాశాలి ప్రముఖ డాక్టర్ రాపోలు సత్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ ఓబీసీ రాష్ట్ర నాయకులు పులి గణేష్. బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు సంగి వెంకన్న. లయన్స్ క్లబ్ లీడర్ చిదిరాల మహేందర్. తాడేం సారయ్య. మొకు దెబ్బ రాష్ట్ర నాయకులు కమ్మగాని వెంకటేశ్వర్లు. నంద్యాల ఉమాకర్. కొనకటి కళింగ రాజు. చేరిపెల్లి అశోక్ మహర్షి తదితరులు పాల్గొన్నారు.




# నాయికోటి రాజన్నకు సన్మానం

**పాలకుర్తి వాణి, జనగామ :** ఇటీవల హైదరాబాదులో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గా గెలుపొందిన నాయకోటి రాజన్న ను జనగాం జిల్లా డీలర్ సంఘం నాయకులు ఊటుకూరు మురళీధర్ రావు సారథ్యంలో రాజన్నను శాలువాతో ఘనంగా సత్కరించారు. రాష్ట్రఅధ్యక్షులు నాయికోటి ని అభినందించారు. జనగాం జిల్లాలో రేషన్ షాప్ లో నిల్వలు ఉన్న దొడ్డు బియ్యం పాడైపోతున్నాయని, బియ్యని గోదాముకు తరలించాలని రాష్ట్ర అధ్యక్షులు నాయకోటి రాజన్నకు వినతి పత్రం సమర్పించారు.ప్రభుత్వం మీనిఫెస్టోలో పెట్టిన విధంగా 5000వేలు గౌరవ వేతనం, 300రూపాయలు కమిషన్ ఇప్పించి హమాలీ కిరాయి ప్రభుత్వం ఇచ్చే విధంగా సివిల్ సప్లై కమిషర్ ద్వారా ప్రభుత్వానికి జనగాం జిల్లా రేషన్ డీలర్ తరపున సీఎం దృష్టి కి తీసుకెళ్లి అమలు అయ్యే విధంగా చేయాలనీ జనగామ జిల్లా నుండి రేషన్ డిలర్లు రాష్ట్ర అధ్యక్షులు నీ కోరినట్లు ఊటుకూరు మురళీధర్ రావు తెలిపారు. వారి వెంట రామగల్ల శ్రీనివాస్, రామాచారి, బొడ్డ చంద్రశేఖర్, శ్రీధర్, ఆకుల వెంకటేశం, దాసి వెంకటేశ్వర్లు, రాపర్తి ప్రశాంత్, గాదె కిరణ్ కుమార్, లక్ష్మి సాయిరాం, కే.శ్రీనివాస్ ఉన్నారు.

# రఘునాథపల్లిలో కాంగ్రెస్ బైక్ ర్యాలీ



**పాలకుర్తి వాణి, రఘునాథపల్లి:** ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చంద్ర రెడ్డిలు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా శుక్రవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలలో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాదే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన వెల్దిక్రాస్ రోడ్ సమీపంలోని కురుమ భవన్ నుండి బస్టాండ్ సమీపంలోని ఇందిర గాంధీ విగ్రహం వరకు ఈ ర్యాలీ సాగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ రైతు బందు,కొత్త రేషన్ కార్డల పంపిణి, సన్న బియ్యం,ఉచిత విద్యుత్ వంటి అనేక కార్యక్రమాలను చేపట్టిందని వారు తెలిపారు. పార్టీ నాయకులు నామాల బుచ్చయ్య,సింగిరెడ్డి శ్రీనివాస్ లోనే శ్రవణ్,మండల,గ్రామ కమిటీల అధ్యక్ష కార్యదర్శులు,సర్పంచులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ నాయకులు దాడికి నిరసనగా పాలకుర్తి మండల భారతీయ జనతా పార్టీ శాఖ అధ్యక్షులు మారం రవికుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ దిష్టిబొమ్మను దగ్ధం చేసే క్రమంలో ముందస్తుగా బిజెపి నాయకులను అరెస్టు చేసి దిష్టిబొమ్మ కార్యక్రమాన్ని జరగనివ్వకుండా అడ్డుకోవడం జరిగింది.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ముందస్తు అరెస్టులు అప్రాజస్వామికమని ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలిపే హక్కు భారత ప్రజలకు ఉంటుందని ఇది హేయమైన చర్య అని అన్నారు .ఈ కార్యక్రమంలో కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్ తదితరులున్నారు.

# జనగామలో కృష్ణాష్టమి వేడుకలు

**హాజరైన అంజన్ కుమార్ యాదవ్**



**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ జిల్లా కేంద్రంలో శుక్రవారం యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని నెహ్రూ పార్క్ నుండి బస్టాండ్ వరకు యాదవులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్,మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ తదితరులు హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో అంజన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ కార్యక్రమాలతో ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. అదేవిధంగా కృష్ణాష్టమి ప్రాధాన్యతను గురించి మాట్లాడారు. కాగా, జిల్లాలోని పలువురు యాదవ సంఘం నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వధించిన ఎర్రబెల్లి



**పాలకుర్తి వాణి, యాదాద్రి భువనగిరి :** పాలకుర్తి మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ సోదరి వివాహం యాదగిరి గుట్ట సాహితీ కన్వీన్షన్ లో జరగగా, ఈ వివాహ వేడుకలకు మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించారు. ఈ వివాహ వేడుకలో జిల్లా, మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.


Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341